# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 309 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం ● 19, మే 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కేయూ వీసీ రమేశ్‌పై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశం



హైదరాబాద్,మే18(నమస్తే ఉదయం): కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేశ్‌పై విజిలెన్స్ విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. వర్సిటీలోని భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోకుండా కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు నిధుల దుర్వినియోగం, పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ, పార్ట్‌టైం లెక్చరర్ల నియామకంలోనూ అక్రమాలు జరిగినట్టు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. ఇప్పటికే అక్రమాలపై ఉద్యోగ, విద్యార్థి సంఘాలు తెలంగాణ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. గతంలో విద్యార్థి సంఘాల వీసీ ఛాంబర్‌లో నిరసనలకు దిగారు. పీహెచ్‌డీ సీట్ల కేటాయింపులో అక్రమాలు జరిగట్లు వీసీపై ఆరోపణలు వచ్చాయి. వీసీపై ఫిర్యాదుల వర్షం వెల్లువెత్తడంతో తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటశం విచారణకు ఆదేశించారు.



# దంచికొట్టిన వాన

- సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం
- వరద నీటితో పొంగిపొర్లుతున్న నాలాలు
- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం
- ఉమ్మడి మెదక్, భూపాలపల్లిలో జోరువాన
- బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్
- వాతావరణశాఖ వెల్లడి
- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన
- అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం
- సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం

హైదరాబాద్,మే18 (నమస్తే ఉదయం): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వర్షం దంచి కొట్టింది. మధ్యాహ్నం నుంచి కూడా వాతావరణం చల్లబడి ఉండగా, సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో నగరం తడిసిముద్దయ్యింది. భారీ వర్షం కురవడంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తిగా జలమయమయ్యాయి. నాలాలు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపైకి వరద నీరు భారీగా వచ్చి చేరింది. పలు చోట్లా వాహనాలు నీటమునిగాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సంబంధింత విభాగాల సిబ్బంది రంగంలోకి దిగి పరిస్థితులు చక్కబెడుతున్నాయి. కాగా, నగరంలోని వనస్థలిపురం, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్, నాంపల్లి, ఉప్పల్, ఖైరతాదాబాద్, ఓల్డ్ సిటీ, పంజాగుట్టా, మెహిదీపట్నం, మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తోపాటు తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. పలు చోట్లా భారీ వర్షం కురవడంతో వరద నీరు రోడ్లపైకి వచ్చి చేరింది. దీంతో ట్రాఫిక్ భారీగా జామ్ అయ్యింది. రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు. ఇటు లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తి గా జలమయమయ్యాయి. నాలాలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్లా చెట్లు విరిగిపడి రోడ్లపై పడినట్లు తెలుస్తోంది. పలు చోట్లా రోడ్లు వరద నీటితో చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరద నీరు

మిగతా.. 2లో

# కేబినేట్ భేటీకి ఈసీ అనుమతి నిరాకరణ

- ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభావం ఉంటుందని ఈసీ వెల్లడి
- ఇసి అనుమతి కోసం రాత్రి 7గంటల వరకు ఎదురుచూపులు
- సచివాలయంలోనే సిఎం, మంత్రులు, సిఎస్, అధికారులు
- సోమవారం వరకు అనుమతి కోసం ఎదురు చూడాలని నిర్ణయం
- లేకపోతే మంత్రులతో కలసి ఢిల్లీలో ఇసిని కలుస్తామన్న సిఎం రేవంత్
- రైతులు, రుణమాఫీ తదితర అంశాలపై చర్చించాలనుకున్నట్లు వెల్లడి

హైదరాబాద్,మే18(నమస్తే ఉదయం): ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన అంశాలపై చర్చించలేకపోయామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే కేబినేట్ భేటీ జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. సోమవారం లోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరుతామని చెప్పారు. ఇసి అనుమతి లేని కారణంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం వాయిదా పడింది. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాకపోవడంతో

మిగతా.. 2లో




# తెలంగాణ ఈఏపీ సెట్ ఫలితాల విడుదల

- అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు
- 90.18శాతం బాలికల ఉత్తీర్ణత
- ఇంజనీరింగ్‌లో 74 38శాతం బాలురు,
- 75.85శాతం బాలికల ఉత్తీర్ణత
- ర్యాంకులను ఎగురేసుకు పోయిన ఎపి విద్యార్థులు

హైదరాబాద్,మే18(నమస్తే ఉదయం): టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికలు ఉత్తిర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రికల్చర్ , ఫార్మ విబాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఎపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు.టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య – శ్రీకాకుళం,

మిగతా.. 2లో



## మెట్రో సమయాల్లో మార్పు లేదు

- స్పష్టం చేసిన హైదరాబాద్, మెట్రో అధికారం

హైదరాబాద్,మే18(నమస్తే ఉదయం): ప్రయాణికుల రద్దీ కారణంగా హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేశారంటూ వస్తోన్న వార్తలను మెట్రో అధికారులు ఖండించారు. మెట్రో రాకపోకల్లో ఎలాంటి మార్పు లేదని.. ఎప్పటిలానే ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకే సేవలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం రాత్రి 11:45 గంటల వరకు, అలాగే, ప్రతి సోమవారం ఉదయం 5:30 గంటల నుంచే రైళ్ల రాకపోకలపై పరిశీలన మాత్రమే జరిగిందని.. ఇంకా ఆ టైమింగ్స్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అధికారులు వెల్లడించారు.

మిగతా.. 2లో




## టీఎస్ఎస్పీడీసీఎల్ ఇక నుంచి టీజీఎస్పీడీసీఎల్

- చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,మే18(నమస్తే ఉదయం): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలుగా సాగుతున్న ఉద్యమ ఆకాంక్షలను రాష్ట్ర నామకరణం ప్రతిబింబించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. విధాన పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్‌లు, సర్క్యులర్‌లు, నివేదికలు , ఇతర కమ్యూనికేషన్ మెటీరియల్‌లతో సహా అన్ని అధికారిక పత్రాలు ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయాల యొక్క అన్ని అధికారిక కమ్యూనికేషన్‌లలో టీఎస్ కి బదులుగా టీజీ నామకరణాన్ని ఉపయోగిస్తాయి. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు,

మిగతా.. 2లో



## సుచిత్ర పరిధిలో భూ వివాదం

- మాజీ మంత్రి మరో 15మంది మధ్య తగవు
- భూమి తమదంటే తమదని వాదులాట
- కోర్టు తీర్పు తమకే అనుకూలమన్న 15మంది
- ఫెన్సింగ్ తొలగించేందుకు మల్లారెడ్డి అనుచరుల యత్నం
- ఉద్రిక్తత నేపథ్యంలో మల్లారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మేడ్చల్,మే18(నమస్తే ఉదయం): మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి


మిగతా.. 2లో

## ఎన్నికల ప్రచారం కోసమే పోటీకి దూరం

- రాయబరేలీ, అమేథీలు గాంధీ కుటుంబంతో విడదీయలేనివి
- ఇక్కడి ప్రజలతో మాకు నిరంతర సంబంధాలు
- ఓటమి భయంతో తప్పకున్నారన్న విమర్శలకు కౌంటర్
- మోడీ భయంతోనే వదోదర వదిలి పెట్టారా అని ఎదురు ప్రశ్న
- మీడియ సమావేశంలో ప్రియాంక సూటిగా సమాధానాలు

న్యూఢిల్లీ,మే18(నమస్తే ఉదయం): ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంపైనే తాను ప్రధానంగా దృష్టి కేంద్రీకరించానని

మిగతా.. 2లో






## మేడిగడ్డ రక్షణ పనులు ప్రారంభం

- వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ సమయం వృధా

హైదరాబాద్,మే18(నమస్తే ఉదయం): ఎన్నికలతో పాటు, కొంత ఉదాసీనత కారణంగా మేడిగడ్డ వద్ద రక్షణ చర్యలకు ఆలస్యంగా అయినా నిర్నయం తీసుకున్నారు. ఈయేడు త్వరగా రుతుపవనాలు వస్తాయని అంటున్నారు. మరో పక్షం రోజులే ఇందుకు గడువు ఉంది. వర్షాలకు ముందే మరమ్మత్తులు చేస్తేనే నీటిని ఎత్తి పోయడానికి అవకాశం ఉంటుంది. ఈ పదిహేను రోజుల్లో ఇది పూర్తవుతుందా అన్నదే అనుమానం.

వర్షాకాలంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు సంబంధించిన పనులను ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రారంభించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి

మిగతా.. 2లో




## ముగిసిన ఐదో దశ పోలింగ్ ప్రచారం

- 20న జరగనున్న ఐదో దశ పోలింగ్


న్యూఢిల్లీ,మే18(నమస్తే ఉదయం): లోక్ సభ ఎన్నికల్లో భాగంగా 5వ విడత ఎన్నికలకు ఈ సాయంత్రం ప్రచారం ముగిసింది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐదో దశ పోలింగ్ మే 20న జరగనుంది. ఈ దశలో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మే 20న జరగనున్న ఐదో దశలో బీహార్‌లో 5,జారండ్‌లో 3, మహారాష్ట్రలో 13, ఒడిశాలో 5, ఉత్తరప్రదేశ్‌లో 14, పశ్చిమ బెంగాల్‌లో 7, జమ్మూ & కాశ్మీర్, లడఖ్‌లో

మిగతా.. 2లో

# సిఎం రేవంత్‌తో ముగ్గురు బిజెపి ఎమ్మెల్యేల భేటీ

## రైతు సమస్యలు, ధాన్యం కొనుగోళ్లపై వినతిపత్రం అందచేత

హైదరాబాద్,మే18(నమస్తే ఉదయం): తెలంగాణ రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్న బీజేపీ నేతలు హఠాత్తుగా సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఈసీ పర్మిషన్ వస్తే మంత్రి వర్గ సమావేశం నిర్వహించాలనుకున్న రేవంత్ రెడ్డి సచివాలయంలోనే ఉన్నారు. అయితే హఠాత్తుగా ఆయనను కలిసేందుకు బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు



రామారావు పటేల్, పైడి రాకేష్ రెడ్డిలు వచ్చారు. వారితో రేవంత్ రెడ్డి అరగంటపాటు

మిగతా.. 2లో

# బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

- అప్పడే మనవైపు కన్నెత్తి చూడాలంటే ఆలోచిస్తారు
- అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం
- అధికారం కోసం కాంగ్రెస్ ఆచరణసాధ్యం కాని హామీలు
- అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం
- పదేళ్లలో మా లక్ష్యం ఎంత బలంగా ఉందో చాటాం
- అంబాలా, ముంబై ప్రచారంలో ప్రధాని మోడీ

అంబాలా/ముంబై,మే18(నమస్తే ఉదయం): కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు.

మిగతా.. 2లో



జనరల్ న్యూస్ GENERAL NEWS
ఆదివారం ● 19, మే 2024
నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక


# సిఎం రేవంత్‌తో ముగ్గురు బిజెపి ఎమ్మెల్యేల భేటీ

**మొదటిపేజీ తరువాయి..**

సమావేశం అయ్యారు. రైతు సమస్యలు అదేవిధంగా ధాన్యం కొనుగోలుపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని బీజేపీ నేతలు ప్రకటించారు. ఈ మేరకు వారు సమర్పించిన వినతి పత్రాన్ని మీడియాకు రిలీజ్ చేశారు. ముఖ్యమంత్రితో ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు భేటీ కావడంతో బీజేపీలోనూ చర్చనీయాంశం అయింది. మామూలుగా అయితే వినతి పత్రం ఇవ్వడానికి ముఖ్యమంత్రిని కలిసేందుకు బీజేపీ శాసనసభాపక్షం మొత్తం కలిసి వెళ్తుంది. ప్రత్యేకంగా ముగ్గురు వెళ్లే అవకాశం ఉండదు. అయితే ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు ఏ ఉద్దేశంతో వెళ్లారన్నదానిపైనా బీజేపీలో చర్చ జరుగుతోంది. బీజేపీ శాసనసభాపక్షం నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎన్నికల ముందు వరకూ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. నిర్మల్ నియోజకవర్గం నుంచి ఆయన కాంగ్రెస్ తరపునే పోటీ చేయాల్సి ఉంది. కానీ ఎన్నికలకు ఆరు నెలల ముందట బీజేపీలో చేరి ఆ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. ఇటీవల కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. ఆయనపై కీలక ఆరోపణలు చేశారు. మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ లోకి వస్తానని తనతో చెప్పారని కానీ తాను పట్టించుకోలేదన్నారు. రామారావుపటేల్ కూడా కాంగ్రెస్ నేతనే. ఆయన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరి గెలిచారు. పైడి రాకేష్ రెడ్డి వ్యాపారవేత్తగా పేరు గడించి బీజేపీలో చేరారు. ఆర్మూర్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. వీరు ముగ్గురికీ బీజేపీతో అంతంతమాత్రంగానే అనుబంధం ఉండటం.. ప్రత్యేకంగా సీఎం రేవంత్ ను కలవడంతో గుసగుసలు ప్రారంభమయ్యాయి.

అయితే ఎమ్మెల్యేలు ఏ పార్టీ వారన్నది సమస్య కాదని.. ఎవరు అడిగినా అపాయింట్ మెంట్ ఇస్తానని రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించారు. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. రేవంత్ రెడ్డిని కలిశారు. వారిలో చాలా మందిపై పార్టీ మార్పు ప్రచారం జరిగింది. అయితే బీజేపీ ఎమ్మెల్యేలు భిన్నం. అందుకే వారిపై పెద్దగా ఇలాంటి చర్చలు జరగకపోవచ్చని అంచనా వేస్తున్నారు.

# మేడిగడ్డ రక్షణ పనులు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రతిపాదనలు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడీషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్ట్రానికి రానున్నారని సమాచారం.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. పనుల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లపై ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీని వేయగా నివేదికను సైతం సమర్పించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎస్ఎల్‌బీసీ పనుల ప్రారంభంపై ఇరిగేషన్ సెక్రటరీ శుక్రవారం నిర్మాణ ఏజెన్సీలు, ఇంజినీర్ అధికారులతో చర్చించారు.బరాజ్‌లోని బ్లాక్-7లో 8 గేట్లను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వరద ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలని, అందుకు గేట్లను పూర్తిగా తెరచి ఉంచాలని, ఆటంకంగా మారిన ఇసుకమేటలు, రాళ్లను తొలగించాలని ఎన్‌డీఎస్ఏ కమిటీ సూచించించింది. అందుకు సంబంధించిన పనులను చేట్టాలని బరాజ్ నిర్మాణ ఏజెన్సీకి ఇరిగేషన్‌శాఖ ఇటీవలనే ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ మొత్తం 8 గేట్లలో ఇప్పటికే ఒక గేటును ఎత్తి పెట్టింది. మరో 2 మినహా మిగతా గేట్లను సైతం సాంకేతిక ఇబ్బందులు లేకుండానే ఎత్తే అవకాశముందని ఎల్‌అండ్‌టీ అధికారులు వెల్లడిస్తున్నారు. పగుళ్లు ఏర్పడిన 20వ పిల్లర్, దానిపక్కన ఉన్న పిల్లర్ గేట్లను ఎత్తడంలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడుతున్నది. బరాజ్‌కు దిగువన, ఎగువన పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగిస్తున్నది. రాఫ్ట్ కింద ఉన్న రంధ్రాలను ఇసుక, సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసేందుకు, షీట్ పైల్స్‌ను వేసేందుకు సైతం సంసిద్ధమైంది.

# సుచిత్ర పరిధిలో భూ వివాదం

**మొదటిపేజీ తరువాయి..**

తమదంటూ మరో 15 మంది వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని ఆ 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో నెలకొన్న భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేశారని..

దాన్ని తొలగించాలని తన అనుచరులను ఆదేశించారు. తనది, తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అయితే, మల్లారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు బారికేడ్లు, ఫెన్సింగ్ లను తొలగిస్తుండగా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి సర్దిచెప్పేందుకు యత్నించారు. వివాదంలో ఉన్న భూమిలో ఘర్షణకు దిగొద్దని పోలీసులు మల్లారెడ్డి సహా, మరో వర్గానికి సర్దిచెప్పారు. అయితే, తన భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసులతో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. 'నాపై కేసు పెడితే పెట్టుకోండి. నా స్థలాన్ని నేను కాపాడుకుంటా' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్ తొలగించారు. కాగా, గతంలో ఈ భూమి తమదేనంటూ 15 మంది వచ్చారు. 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామని.. కోర్టు తీర్పు కూడా తమకు అనుకూలంగా వచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి అనుచరులు తమను బెదిరిస్తున్నారని 15 మంది ఆరోపిస్తున్నారు. అయితే, ఈ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరు వర్గాలకు సూచించారు. 14 ఏళ్ల కిందటే తాము ఈ ప్రాపర్టీ తీసుకున్నామని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. '2 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి అన్నీ డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే, ఇదే సర్వే నెంబర్ లో తమకు భూమి ఉందంటూ కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారు. 8 ఏళ్ల నుంచి కోర్టులో కేసు నడుస్తుంది. వారు 4 ఎకరాల 26 గుంటలు ఉన్నాయని చెబుతున్నారని.. డాక్యుమెంట్లు ఉంటే సర్వే చేయించుకోమని చెప్పాం. అయినా దౌర్జన్యంగా రాత్రికి రాత్రే మా భూమిలో షెడ్లు కూలగొట్టి ల్యాండ్ కబ్జా చేసేందుకు యత్నించారు. రౌడీలను పెట్టి దౌర్జన్యం చేయాలని చూస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మా భూమిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాం. అన్నీ డాక్యుమెంట్లు చెక్ చేసుకోవాలని చెప్పాం. దీనిపై కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేస్తాం.' అని మల్లారెడ్డి చెప్పారు. అయితే భూ వివాదానికి సంబంధించి మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు భారీగా చేరుకోగా.. పోలీసులు వారిని నిలువరించారు.

# మెట్రో సమయాల్లో మార్పు లేదు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రయాణికుల రద్దీ, రైళ్లు, ట్రాక్ నిర్వహణ వంటి వాటిపై సాధ్యా సాధ్యాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మెట్రో రైళ్ల టైమింగ్స్ విషయంలో ప్రయాణికులెవరూ అయోమయానికి గురి కావొద్దని, యథావిధిగా నిర్దిష్ట సమయానికే రాకపోకలు ఉంటాయని స్పష్టత ఇచ్చారు. కాగా, మెట్రో టైమింగ్స్ మారాయని.. ప్రతిరోజూ రాత్రి 11:45 గంటల వరకూ చివరి రైలు అందుబాటులో ఉంటుందని.. అలాగే ప్రతి సోమవారం ఉదయం 5:30 గంటలకే మెట్రో రాకపోకలు ప్రారంభం కానున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రచారంపై అధికారులు క్లారిటీ ఇచ్చారు.

# ముగిసిన ఐదో దశ పోలింగ్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనుంది. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ, ల,క్నో కైసర్‌గంజ్‌బీ బీహార్‌లోని హాజీపూర్, సరన్‌బీ మహారాష్ట్రలోని ముంబై నార్త్, ముంబై నార్త్-వెస్ట్, ముంబై నార్త్-ఈస్ట్, ముంబై నార్త్-సెంట్రల్, ముంబై సౌత్, ముంబై సౌత్-సెంట్రల్, కళ్యాణ్ నియోజకవర్గాలకు ఈ దశలో పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాయ్ బరేలి బరిలో నిలవగా, అమేథీ బరిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ బీజేపీ నుంచి రెండో సారి గెలవడానికి ప్రయత్నిస్తున్నారు.

# బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

మొదటిపేజీ తరువాయి..

కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ శనివారంనాడు ప్రసంగించారు. ఆరో విడత ఎన్నికల్లో భాగంగా హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరుగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే, శత్రువులు మనపై ఏది చేయడానికైనా ముందు వందసార్లు ఆలోచిస్తారు. పాకిస్థాన్ 70 ఏళ్ల నుంచి భారతదేశానికి ఇక్కట్లపాలు చేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులు ఉన్నాయి. ఇవాళ వాళ్ల చేతుల్లో భిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వం అనేది ఉంటే శత్రువులు వణుకుతారని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను ప్రస్తావిస్తూ, అక్కడి పరిస్థితిని బలహీన ప్రభుత్వం ఉంటే మార్చగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళ్లు ఆందోళనతో ఉండేవారనీ, ఈరోజు పదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయని చెప్పారు. బలమైన మోదీ ప్రభుత్వం 370వ అధికరణ అనే గోడను కూల్చేసిందని, కశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడడానికి మరో 17 రోజులే ఉన్నాయని, నాలుగు విడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులను ప్రజలు చిత్తుచేశారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని, దేశవ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ప్రజల కలలు పండించడమే తన రిజల్యూషన్ అని, అదే తన గ్యారెంటీ అని మోదీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా రేయింబవళ్లు పనిచేస్తానని, వికసిత్ భారత్‌కు పేదలు, యువకులు, మహిళలు, రైతులు నాలుగు మూల స్తంభా లని చెప్పారు. నా దేశం, నా హిందుస్థాన్ బలపడాలనే ఆలో చనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టం చేస్తానని అన్నారు. ఇకపోతే తరవాత మహారాష్ట్రలో పర్యటించారు. కాంగ్రెస్ చెబుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే భారత్ దివాళా తీయడం ఖాయమని ప్రధాని మోదీ విమర్శించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ముంబయిలో పర్యటించారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ముంబయికి నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని మావోయిస్టుతో పోల్చిన ఆయన.. దాన్ని అమలు చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పతానావస్థకు చేరుతుందని చివరకు భారత్ దివాళా తీస్తుందని విమర్శించారు. మనుగడే కష్టంగా మారిన కాంగ్రెస్ ఇష్టాను సారంగా హామీలు ఇస్తోంది. దేవాలయాల్లో బంగారం, మహిళల మెడలో మంగళసూత్రాలపై ఆ పార్టీ కన్ను పడింది. 50 శాతం వారసత్వ పన్ను విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ప్రజల ఆస్తిని ఎక్స్ రే తీసి, ఓట్ జిహాద్ గురించి మాట్లాడే వారి ఓటు బ్యాంకుకు అప్పగిస్తోంది. పది సంవత్సరాల పాలనాకాలానికి సంబంధించిన రిపోర్ట్ కార్డు, 25 సంవత్సరాల దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం నా వద్ద ఉన్న ప్రణాళికలు ఒక వైపు, పదుల సంఖ్యలో ప్రధాని అభ్యర్థులు ఉన్న ఇండియా కూటమి మరో వైపు నిలబడ్డాం. ప్రజలు ఎటు వైపు ఉండాలో ఇప్పటికే తేల్చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దైనా అతి కష్టంతో కూడుకున్న పనులు. వాటిని మా హయాంలో పూర్తి చేయగలిగాం. ఇవన్ని మీ విలువైన ఓటుని సరైన నాయకత్వానికి అప్పగించడం వల్లే అయ్యాయి. మరోసారి బీజేపీ సర్కార్‌ని ఆశీర్వదించండని ప్రధాని మోదీ ఓటర్లను కోరారు.

# ఎన్నికల ప్రచారం కోసమే పోటీకి దూరం

**మొదటిపేజీ తరువాయి..**

ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. అందువల్లే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను, సోదరుడు రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో దిగితే బీజేపీ లాభ పడుతుందని అభిప్రాయపడ్డారు అయితే అమేఠీ, రాయ్‌బరేలీని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వదులుకోదని ఈ సందర్భంగా ప్రియాంక పేర్కొన్నారు. శనివారం న్యూఢిల్లీలో ప్రియాంక గాంధీ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మీరు.. ఈ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదంటూ అడిగిన ప్రశ్నకు ప్రియాంక గాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు.గత పక్షం రోజులుగా రాయ్‌బరేలీలో తాను ప్రచారం చేస్తున్నానని తెలిపారు. అలాగే రాయ్‌బరేలీతో గాంధీ ఫ్యామిలీకి గతం నుంచి సంబంధాలు ఉన్నాయని.. అవి కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. తాము రాయ్‌బరేలీ నుంచి విజయం సాధించకపోయినా.. తాము ఇక్కడికి వస్తామని.., ప్రజలను కలుస్తామని.. వారితో మమేకమవుతాని ఈ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు సైతం తమపై అంత నమ్మకముందన్నారు. కేరళలోని వాయ్‌నాడ్ నుంచే కాకుండా గాంధీ ఫ్యామిలీకి కంచుకోట రాయ్‌బరేలీ నుంచి సైతం రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో నిలిచారని ఈ సందర్భంగా ప్రియాంక గుర్తు చేశారు. రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి తన తల్లి సోనియాగాంధీ దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. అయితే ఈ ఏడాది తొలినాళ్లలో ఆమె రాజ్యసభకు వెళ్లారని వివరించారు. తాను రాయ్‌బరేలీలో, రాహుల్ అమేఠీలో 15 రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే.. దేశవ్యాప్తంగా పార్టీ తరఫున ప్రచారాన్ని ఎవరు నిర్వహిస్తారని ప్రియాంక ఈ సందర్భంగా ప్రశ్నించారు. అయితే తాను ఎన్నికల్లో పోటీ చేయడంపైన కానీ.. పార్లమెంటేరియన్ కావడంపై కానీ ఆలోచన లేదన్నారు. కానీ పార్టీ తనకు ఏ పని చేయమంటే.. ఆ పని చేసేందుకు తాను సిద్ధమని ప్రియాంక గాంధీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు భావిస్తే.. అ క్రమంలో ఎన్నికల బరిలో దిగుతానని ప్రియాంక స్పష్టం చేశారు. మరోవైపు ప్రియాంక గాంధీ ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని అర్థమైందని.. అందుకే ఆమె ఎన్నికల బరిలో దిగలేదంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా ఆమె ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఏమి బీజేపీ చెప్పినట్లు నడుచుకోవడం లేదని.. బీజేపీ విమర్శలను ఖండించారు. ఇక అమేఠీని రాహుల్ గాంధీ వదిలి.. రాయ్‌బరేలీని ఎంచుకోవడంపై బీజేపీ చేస్తున్న విమర్శలను ప్రియాంక తిప్పికొట్టారు. 2014లో ప్రధాని మోదీ గుజరాత్‌లోని వడోదరలో పోటీ చేశారని గుర్తు చేశారు. అనంతరం ఆయన వారణాసి నుంచే ఎన్నికల బరిలో నిలుస్తున్నారని తెలిపారు. అంటే మోదీ వడోదరను భయంతో వదిలివేశారా?అని ప్రియాంక ప్రశ్నించారు. ఇక గత ఎన్నికల్లో అమేఠీ నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ.. బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ చేతిలో 55 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఆ క్రమంలో అమేఠీలో మరోసారి రాహుల్ బరిలో దిగితే ఇరానీ చేతిలో ఓటమి తప్పదని భయపడ్డారని .. అందుకే రాహుల్ గాంధీ ఈ సారి రాయబరేలి నుంచి బరిలో దిగారంటూ బీజేపీ ఆరోపణలు సంధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీ పైవిధంగా స్పందించారు.

# దంచికొట్టిన వాన

మొదటిపేజీ తరువాయి..

ప్రవహిస్తుంది. ఇంకొన్ని చోట్లా వాహనాలు నీటమునిగాయి. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా వర్షం కురిసినట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్లా భారీ వర్షం కురిసినట్లు సమాచారం అందుతోంది. వర్షం భారీగా పడడంతో పలువురు రైతులు పంటనష్టపోయినట్లు తెలుస్తోంది. అయితే, రాష్ట్రంలో వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ సూచించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ కు దగ్గరగా ఉన్న వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి తోపాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి వర్షాలు కురుస్తాయని, నాలుగు ఐదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొన్న విషయం విధితమే. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది, అది మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశముందని, ఈ నేపథ్యంలోనే ఈనెల 23 వరకు తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఏపీలోని పలు జిల్లాల్లో, అదేవిదంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పిడుగులు పడే అవకాశముందని కూడా పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సంబంధిత అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. శుక్రవారం కూడా హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో పిడుగుపాటుకు గురై రాష్ట్రంలో పలువురు వ్యక్తులు మృతిచెందిన విషయం తెలిసిందే. మరోవైపు రానున్న 5 రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాఅలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించ నున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ªాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమీటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్ధిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి.

రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# తెలంగాణ ఈఏపీ సెట్ ఫలితాల విడుదల

మొదటిపేజీ తరువాయి..

రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష - కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి - విజయనగరం,10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజినీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక
ఎంసెట్ ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.

# కేబినేట్ భేటీకి ఈసీ అనుమతి నిరాకరణ

మొదటిపేజీ తరువాయి..

కేబినెట్ భేటీని రద్దు చేశారు. శనివారం సాయంత్రం మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించింది. ఇందుకు సంబంధించిన అజెండాను కూడా సీఎస్ సిద్ధం చేశారు. కానీ, ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు సచివాలయం నుంచి తిరిగి వెళ్లి పోయారు. ఈసీ అనుమతి వచ్చినప్పుడే కేబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. ఎల్లుండి లోపు ఈసీ అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్లి ఈసీ అనుమతి కోరాలని సీఎం నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పాటు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న ఉండటంతో కేబినెట్ సమావేశానికి ఈసీ అనుమతించలేదని సమాచారం. శనివారం మధ్యాహ్నం కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కానీ ఒక వైపు లోక్‌సభ ఎన్నికల కోడ్, మరో వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేబినెట్ సమావేశానికి అనుమతించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈసీని కోరింది. కానీ శనివారం రాత్రి వరకు ఈసీ నుంచి అనుమతి రాలేదు. ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కేబినెట్ భేటీ నిలిచి పోయింది. ఈసీ నుంచి ఏ క్షణమైన అనుమతి వస్తుందని మంత్రులు అందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినేట్ భేటీకి హాజరయ్యేందుకు ఆఫీసులకు చేరుకున్నారు. కానీ రాత్రి 7 గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినేట్ భేటీ జరగలేదు. దీంతో చేసేదిలేక సీఎంతో పాటు మంత్రులు వెనుదిరిగి వెళ్లారు.రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా సిద్ధం చేసుకుంది. కానీ తెలంగాణ కేబినేట్ సమావేశం వాయిదా పడింది. ఈసీ స్పందించకపోవడంతో మంత్రివర్గ సమా వేశాన్ని వాయిదా వేసినట్లు సర్కార్ తెలిపింది. ఇదిలావుంటే పర్మిషన్ పై క్లారిటీ రాకపోవటంతో.. సెక్రటేరియట్ లో ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, కొండా సురేఖ సహా.. ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు, కాళేశ్వరం ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

అయితే, ఈ సమీక్ష అనంతరం కొద్దిసేపు వేచి చూసిన సీఎం, మంత్రులు.. అప్పటికీ ఈసీ నుంచి క్లారిటీ ఇవ్వకపోవడంతో సచివాలయం నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఈసీ నుంచి అనుమతి రాకపోవ డంతో కొన్ని కీలక అంశాలను చర్చించలేకపోయామన్నారు. కేబినేట్ భేటీపై సోమవారం లోగా ఈసీ అనుమతి కోసం వేచి చూస్తామన్నారు.


# టీఎస్ఎస్పీడీసీఎల్ ఇక నుంచి టీజీఎస్పీడీసీఎల్

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్ర సంస్థలు, స్వయంప్రతిపత్త సంస్థలు , ఇతర ప్రభుత్వ సంస్థలకు తెలంగాణ నామకరణం తక్షణమే టీఎస్ స్థానంలో రాష్ట్ర అధికారిక ప్రాతినిధ్యంగా టీజీ ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం శాఖలకు పంపిన మెమోలో, తక్షణమే అమలులోకి వచ్చేలా టీజీని రాష్ట్ర స్థాయిలో అధికారిక సంక్షిప్తీకరణగా స్వీకరించినట్లు ఆమె తెలిపారు. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం రెండవ ఉద్యమం ప్రారంభమైన ఆకాంక్షలను సముచితంగా ప్రతిబింబిస్తున్నందున, రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నామకరణంగా ఉపయోగించిన టిఎస్‌ని భర్తీ చేయాలని సంబంధిత అన్ని శాఖలను కోరింది. ఈ నేపథ్యంలోనే.. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో టీఎస్ స్థానంలో టీజీ పేరుతో లోగో మార్చింది ఎస్పీడీసీఎల్. అయితే.. భవిష్యత్ అవసరాలన్నింటికీ కమ్యూనికేషన్ ప్రామాణీకరణ ఉంటుందని, అధికారిక కమ్యూనికేషన్లన్నింటికీ రాష్ట్రాన్ని సూచించే టీజీని ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చీఫ్ సెక్రటరీ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో తెలిపారు.

ఇప్పటికే ఉన్న స్టేషనరీ, పాత టీఎస్ నామకరణం ఉన్న ప్రింటెడ్ మెటీరియల్‌ను పరిశీలించాలని శాఖలను కోరారు. అధికారిక పత్రాల నుండి టీఎస్ యొక్క కాలపరిమితి భర్తీకి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మరియు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి అధికారిక హోదా మరియు కమ్యూనికేషన్ మోడ్‌గా అప్డేట్ చేయబడిన టీజీతో ఓవర్ ప్రింటింగ్‌తో భర్తీ చేయాలని వారిని ఆదేశించారు.

## ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించిన కార్పొరేటర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్...




**కూకట్‌పల్లి, మే 18 (నమస్తే ఉదయం):** ఈ నేల 12వ ఎలక్షన్ కోడ్( ఎం సి సి) అమలులో ఉండగా బాలానగర్ కార్పొరేటర్ పోలింగ్ స్టేషన్స్ కి సమీపంలో144 సెక్షన్ అమలులో ఉంటుంది అనే విషయాన్ని విస్మరించారని మేడ్చల్ మల్కాజ్గిరి ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ కార్పొరేటర్ ను విమర్శించారు. నలుగురు కంటే ఎక్కువ మంది ఉండకూడని ప్రదేశంలో సుమారు 100 మంది కంటే గుమ్మిగూడి కార్పొరేటర్ జన్మదినం జరపడం ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించడమే అని అన్నారు. దీనిపై సమీప పోలీస్ స్టేషన్ సిఐ, ఏసీపీకి, సంబంధిత ఎలక్షన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయగడం జరిగిందని అన్నారు. తిరిగి శనివారం జిల్లా ఎలక్షన్ అధికారికి, కలెక్టర్ కి నేరుగా రాత పూర్వకంగా వైస్ చైర్మన్, మేడ్చల్ మల్కాజ్గిరి ఫిషేర్మన్ కమిటీ ఆకుల నరేందర్ ఫిర్యాదు చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించి తప్పక చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## చేపల గుడిసె దగ్ధం




**గట్టు,మే18(నమస్తే ఉదయం):** ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై ఓ పూరి గుడిసె దగ్ధమైంది. గట్టు మండలం ఆరగిద్ద గ్రామానికి చెందిన మారెప్ప పెంచికలపాడు గ్రామా స్టేజ్ వద్ద పూరి గుడిసె నిర్మించుకొని చేపల ఫ్రై చేసి వినియోగదారులకు విక్రయించేవాడు. శనివారం వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి. మంటలు వ్యాపించి పూరి గుడిసె అగ్నికి అహుతైంది. ఈ ఘటనలో వంటసామాగ్రి, ఫ్రిజ్, ఇతర వస్తువులు కాలిపోయాయి. సుమారు రూ. 1.50లక్షల ఆస్తినష్టం వాటిలిందని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ మద్విరట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర వారి ఆరాధన మహెూత్సవం...

### ప్రత్యేక పూజలు నిర్వహించిన జగదీశ్వర్ గౌడ్..

**కూకట్‌పల్లి, మే 18 (నమస్తే ఉదయం):** అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మద్విరట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర వారి ఆరాధన మహెూత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ గౌడ్, సందీప్ ముదిరాజ్, దండే శ్రీనివాస్, అనిల్ రెడ్డి, రమణ చారి, నర్సింహ చారి, గోపి చారి, కమ్మరి రామకృష్ణ చారి, రమేష్ చారి, వెంకట్ స్వామి, నవీన్ రెడ్డి, రాము, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ ఫిష్ మార్కెట్ సమీపంలో వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయని కార్పొరేటర్‌కు స్థానికుల ఫిర్యాదు

### సందర్శించి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతాం...

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్...

**కూకట్‌పల్లి, మే 18 (నమస్తే ఉదయం):** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఫిష్ మార్కెట్ సమీపంలో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమవుతున్నాయని దీనికి శాశ్వత పరిష్కారం చూపాల్సిందిగా అక్కడ ప్రజలు విన్నపం మేరకు ఆ ప్రాంతాన్ని స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటించారు. అనంతరం



కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో బ్రిడ్జ్ పాతదై డౌన్ ఉండడం వల్ల నాల నీళ్లు వచ్చి ఇండ్లలోకి చేరేది గతంలో మేము వేసిన బ్రిడ్జి వల్ల వరద నీరు నాలా వరద నీరు లోపలికి రాకుండా ఆపగలిగాం అని అదేవిధంగా ఇక్కడ అతి త్వరలో రోడ్డు ఎత్తు కూడా పెంచి నీళ్లు నిలవకుండా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్కల రాజేశ్వర్, మురళి ముదిరాజ్, అశోక్ గౌడ్, సర్దార్ జితదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 18(నమస్తే ఉదయం):** జూన్ 9న నిర్వహించు గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న నిర్వహించు గ్రూప్ –1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్– 1 పోస్టులకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు దాదాపు 4లక్షలు పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు. గ్రూప్– 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో గతంలో రెండు సార్లు పొరపాట్లు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడా



అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్ టాయిలెట్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజూ ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాలకు ఇంచార్జీలను నియమించాలని, జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్ లకు సూచించారు. అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో 5,231 మంది అభ్యర్థుల కోసం 14 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలియజేసినారు. ఎలాంటి అసౌకర్యం జరగకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు.

## బడి బయట పిల్లలపై దృష్టిసారించాలి



**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 18(నమస్తే ఉదయం):** చదువు మానేసి బడి బయట ఉన్న పిల్లలందరూ పాఠశాలల్లో చదువుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులు ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు పోలీస్, విద్యాశాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. జూన్ నెల నుంచి అక్టోబర్ నెల వరకు బడిలో చేరిన విద్యార్థులు కొంతమంది వ్యవసాయ పనులకు వెళ్తుండడంతో హాజరు శాతం తగ్గుతోందని, ఆ ప్రభావం పదో తరగతి పరీక్ష ఫలితాలపై పడుతున్నట్లు గుర్తించామన్నారు. అలాగే పిల్లల్లో విద్యా ప్రమాణాలు పడిపోవడమే కాక, వారు చదువులో వెనకబడే అవకాశం ఉందన్నారు. జూన్ 1 నుంచి అంగన్ వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నందున మూడేళ్లు నిండిన చిన్నారులందరూ అంగన్ వాడీ కేంద్రాల్లో చేరేలా వారి తల్లి తండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కేంద్రాల్లో పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు, పోషకాహారాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఐసీడీఎస్, ఐసీపీఎస్, పోషణ అభియాన్, ( డీ హెచ్ఈడబ్ల్యూ) డిస్ట్రిక్ట్ హబ్ ఏమ్పవర్మేంట్ ఆఫ్ ఉమెన్, (ఎన్ హెచ్ టీ ఎస్) న్యూట్రిషన్ & హెల్త్ ట్రాకింగ్ సిస్టం, ( ఎస్ఎస్ఎఫ్ పీ) సుపెర్వైస్డ్ సప్లమెంటరి ఫీడింగ్ ప్రోగ్రాం, సఖి కేంద్రం పనితీరు, విధులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాల అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి, జిల్లాలో బాలల హక్కులు కాపాడేందుకు, మహిళా సాధికారతకు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్, దివ్యాంగుల సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీ డబ్ల్యూవో సుధారాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి నర్సింహ, ఐసిడిఎస్ సిడిపిఓలు హేమలత, కమలాదేవి, సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి...

### ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన మొదటి వార్షికోత్సవం..


### 18వ వార్డు కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్

**రాజేంద్రనగర్,మే18(నమస్తే ఉదయం):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వీరబ్రహ్మేంద్ర స్వామి కాలనీలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన మొదటి వార్షికోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్చారణలు,వేలాది మంది జయజయధ్వానాల మధ్య వేడుకను వైభవంగా నిర్వహించారు.అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామికి అభిషేకం, అర్చన వేదమంత్ర విశ్వశాంతి ప్రార్థన తదితర కార్యక్రమాలు జరిపించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవంలో



18 వ వార్డు కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజునాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ మాట్లాడుతూ...సమాజంలో ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మికత, సేవా భావం కలిగి ఉన్ననాడే భగవంతుని అనుగ్రహం కలుగుతుందని తెలిపారు.నిత్య జీవనంలో భగవంతునిపై భక్తి కలిగి ఉండి ఆధ్యాత్మికంగా మారి సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు.భక్తి భావనలు, కీర్తనలు,భజనలతో భగవంతుడిని ఆరాధించాలన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్నదానం చేపట్టారు.

ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ వార్షికోత్సవంలో కాలనీవాసులు నరసింహచారి,శంకర్ నాయక్, రాజశేఖర్, ధరంవీర్, ప్రభాకర్, శివకుమార్,శ్రీధర్,జగన్, ప్రవీణ్,సుందర్ నాయక్, సంతోష్, రాజు, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.










## విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది..

### మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ విజ్జులత

**రాజేంద్రనగర్,మే18(నమస్తే ఉదయం):** యువత,చదువుకొంటున్న విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ విజ్జులత అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కమ్యూనిటీ కళాశాల,వార్షికోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమాజాభివృద్ధిలో యువత కీలకమైన పాత్ర పోషించవలసి ఉందని అటువంటిది..గంటల తరబడి సామాజిక మాధ్యమాలలో గడపడం,ప్రతి అంశానికి సోషల్ మీడియా పైన ఆధారపడడం వాంఛనీయం కాదన్నారు.ఆధునిక టెక్నాలజీని అవసరమైన మేరకు మాత్రమే వినియోగించుకోవాలి తప్ప వాటికే బానిస కాకూడదని హితవు పలికారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన రిజిస్టర్ డాక్టర్ పి.రఘురామిరెడ్డి మాట్లాడుతూ...వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి దానికి మరింత మెరుగులు అద్దుకుంటే జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడవచ్చన్నారు. విద్యార్థులు తమ కఠినమైన శ్రమపైన ఆధారపడితేనే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని గౌరవ అతిథిగా హాజరైన హెల్ప్ డెస్క్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ఎన్. సిద్దోజీ రావు అన్నారు.అంతకుముందు కళాశాల అసోసియేట్ డీన్,డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ వి.విజయలక్ష్మి కళాశాల వార్షిక నివేదికను అందించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు,సర్టిఫికెట్స్ అందజేశారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## కృత్రిమ మేధను అభివృద్ధి చేసే నైపుణ్యం,సంస్థాగత సామర్థ్యం ఇండియాకు ఉంది..

### ఎంజిఐటిలో కృత్రిమ మేధ సాంకేతిక క్లబ్ ఆవిష్కరణ..

### అమెరికా విస్కాన్సిన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శివరుద్రరాజు

**గండిపేట,మే18(నమస్తే ఉదయం):** గండిపేటలోని మహాత్మగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ (కృత్రిమ మేధ) టెక్నాలజీ క్లబ్‌ను శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికాలోని విస్కాన్సిన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శివరుద్రరాజు,గౌరవ అతిథిగా డార్విన్ సెంటర్ బిఈ పిఎల్ కు చెందిన ఉదయ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు విద్యార్థినీ,విద్యార్థులకు కృత్రిమ మేధ విభాగానికి సంబంధించిన



పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...మనకు తెలియకుండానే దైనందన జీవితంలో కృత్రిమ మేధస్సు భాగమైపోతుందన్నారు. కృత్రిమ మేధను అభివృద్ధి చేసే నైపుణ్యం,కార్మికశక్తి తయారు చేయగల ప్రతిభ సంస్థాగత సామర్థ్యం ఇండియాకు ఉందన్నారు. సామాజిక జీవనంలోని ముఖ్యమైన రంగాలతో కృత్రిమ మేధను ఏకీకరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.సమాజ హితానికి ఉపకరించే కృత్రిమ మేధ సాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు వారి సందేహాలను ఈ సమావేశంలో నివృత్తి చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్ర మోహన్ రెడ్డి,కళాశాల రిసెర్చ్ అడ్వైసర్ డాక్టర్ ఈశ్వర్ ప్రసాద్,రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఫణిరాజ్,కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో నెగ్గిన అవిశ్వాస తీర్మానం..

**నార్సింగి,మే18(నమస్తే ఉదయం):** నార్సింగి మున్సిపాలిటీని హస్తం పార్టీ చేజిక్కించుకున్నది.మున్సిపల్ చైర్మన్ రేఖాయాదగిరికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది.రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి సమక్షంలో శనివారం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఓటింగ్‌లో 14 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా చేతులు లేపారు.

మిగిలిన సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.నార్సింగి మున్సిపాలిటీలో మొత్తం 18 మంది కౌన్సిలర్లు ఉన్నారు.వారిలో 10 మంది కాంగ్రెస్ పార్టీ




కౌన్సిలర్లు,2 బిజెపి కౌన్సిలర్లు,4 బీఆర్ఎస్ కౌన్సిలర్లు,2 స్వతంత్ర కౌన్సిలర్లు ఉన్నారు.గత 20 రోజుల క్రితం మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లు రేఖాయాదగిరి,వెంకటేష్ యాదవ్ లపై12 మంది కౌన్సిలర్ లు అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టారు.

కాగా,అవిశ్వాసం తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు 14 ఓట్లు వచ్చాయి.4 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసానికి గైహాజరయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం తీర్మానం నెగ్గినట్లుగా ఆర్డిఓ వెంకట్ రెడ్డి ప్రకటించారు.మెజార్టీ సభ్యుల ఆమోదంతో తీర్మానం నెగ్గిందని,సభ్యుల ఆమోద తీర్మానాన్ని కలెక్టర్ కు నివేదిస్తామని ఆర్డిఓ వెంకట్ రెడ్డి తెలిపారు.కలెక్టర్ నిర్ణయం మేరకు



చైర్మన్,వైస్ చైర్మన్‌లను ఎన్నుకోవడం జరుగుతుందని వివరించారు. ఓడిపోతామని తెలిసి అవిశ్వాస తీర్మానానికి చైర్మన్ రేఖాయాదగిరి వర్గం దుమ్మా కొట్టింది.ఇక వైస్ చైర్మన్ సైతం తన పదవిని కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాలు అన్ని వృధా అయ్యాయి.గోవా కేంద్రంగా సాగిన క్యాంప్ రాజకీయం ఫలించింది. బీఆర్ఎస్ పార్టీ చెందిన చైర్మన్,వైస్ చైర్మన్ లను అవిశ్వాస తీర్మానంతో గద్దె దించి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్‌ను చైర్మన్‌గా ఎన్నుకోనున్నట్లు సమాచారం.నార్సింగ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకోవడానికి కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్,ముంగి జైపాల్,అశోక్ యాదవ్ లు ప్రధాన పాత్ర పోషించారు.





## లేడీ మన్నార్‌తో బాలయ్య

నందమూరి బాలకృష్ణ దాదాపు రెండు నెలల రాజకీయాల తర్వాత ఎట్టకేలకు సినిమా షూటింగ్ లో జాయిన్ అయ్యాడు. బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న ఇంకా టైటిల్ ఖరారు కాని సినిమాలో కీలక పాత్రలో శ్రియా రెడ్డి నటిస్తుంది అంటూ చాలా రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం బాలయ్య తో పాటు శ్రియా రెడ్డి కూడా షూటింగ్ లో పాల్గొంటుందని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో శ్రియా రెడ్డిని అత్యంత పవర్ ఫుల్ పాత్రల్లో చూశాం. ముఖ్యంగా సలార్‌లో రాధా రమా మన్నార్ పాత్రలో ఆమె నటనకు ఎంతటి ప్రశంసలు దక్కాయో అందరూ చూశారు. కనుక ఆ స్థాయి పవర్ ఫుల్ పాత్రనే దర్శకుడు బాబీ కూడా తన సినిమాలో ఇచ్చినట్లుగా తెలుస్తోంది. బాలయ్య సినిమాలో విలన్స్‌గా పవర్ ఫుల్ పాత్రల్లో మగాళ్లు కనిపిస్తారు. అయితే ఈసారి లేడీ విలన్ తో బాలయ్య ఢీ కొట్టే అవకాశాలు కనపిస్తున్నాయి. ప్రస్తుతం ఇద్దరి కాంబో సన్నివేశాల చిత్రీకరణ జరుపుతున్న నేపథ్యంలో ఎప్పుడెప్పుడు వీరి కాంబో సన్నివేశాలు స్క్రీన్ పై చూస్తామా అంటూ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బాలయ్య మరియు బాబీ మూవీ కి సంబంధించిన విడుదల తేదీ విషయంలో అతి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాల్తేరు వీరయ్య సినిమా తర్వాత బాబీ దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. పైగా బాలయ్య కూడా వరుసగా మూడు విజయాల తర్వాత ఈ సినిమాను చేస్తున్నాడు. ఎలా చూసినా కూడా ఈ సినిమా పక్కా కమర్షియల్ హిట్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

### సుమయా రెడ్డి బర్త్ డే

## స్పెషల్ పోస్టర్




అనంతపురం నుంచి వచ్చిన అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగమ్మాయి సుమయా రెడ్డి నిర్మాతగా, హీరోయిన్‌గా, కథా రచయితగా 'డియర్ ఉమ' చిత్రంతో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. సుమయా రెడ్డి, పృథ్వీ అంబర్ హీరో హీరోయిన్లుగా సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద సుమయా రెడ్డి నిర్మించిన చిత్రం డియర్ ఉమ. ఈ చిత్రానికి సాయి రాజేష్ మహాదేవ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్, టీజర్, నవ్వుతుంటనే అనే సాంగ్ అందరినీ ఆకట్టుకున్నాయి. సుమయా రెడ్డి పుట్టిన రోజు (మే 18) సందర్భంగా డియర్ ఉమ నుంచి స్పెషల్ పోస్టర్ మరియు సాంగ్‌ను రిలీజ్ చేశారు. సుమయా రెడ్డి బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన నీవెవ్వరో అనే మెలోడీ పాట శ్రోతలను ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ నుంచి వస్తోన్న ప్రతీ అప్డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేస్తోంది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చూడబోతున్నామనే హింట్‌ను చిత్రయూనిట్ ఇస్తోంది. ఈ మూవీతో కథా రచయితగా సుమయా రెడ్డి తన అభిరుచిని చాటుకునేలా ఉన్నారు.

### సిరివెన్నెల సీతారామశాస్త్రికి నివాళిగా

## నా ఉచ్ఛ్వాసం కవనం కర్టైన్ రైజర్

దిగ్గజ సినీ గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రికి నివాళిగా రూపొందిన కార్యక్రమం నా ఉచ్ఛ్వాసం కవనం. శృతిలయ ఫౌండేషన్ నిర్వహణలో ఈ కార్యక్రమానికి రామ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. సిరివెన్నెల పాటల అంత రంగాన్ని ఆవిష్కరించే ఈ కార్యక్రమం ఈటీవీలో ప్రతి ఆదివారం ఉదయం 9.30 గంటలకు ప్రసారం కానుంది. తాజాగా నా ఉచ్ఛ్వాసం కవనం ప్రోగ్రాం కర్టెన్ రైజర్ ఈవెంట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ ఈ కార్యక్రమానికి హాజరై టీజర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా సిరివెన్నెల సీతారామశాస్త్రి సోదరుడు శ్రీరామ్ శాస్త్రి మాట్లాడుతూ - మనమంతా ఒక కారణంతో ఈ భూమ్మీదకు వస్తాం. అలా ఒక బృహత్తరమైన బాధ్యతతో పుట్టారు అన్నయ్య సీతారామశాస్త్రి. తన కర్తవ్యాన్ని ముగించి వెళ్లిపోయారు. ఉన్నంతకాలం శ్రమ చేస్తూనే ఉన్నారు. ఎన్నో విలువైన పాటలను మనకు అందించారు. ఆ పాటలతో సమాజాన్ని మేల్కొలిపారు. అన్నయ్య సినిమా పాటల రచయిత కాకుండా ఇంకా గొప్ప స్థాయిలో ఉండేవారని కొందరు అంటారు కానీ అన్నయ్య ఆ మాట ఒప్పుకోడు. సినిమా మాధ్యమం వల్లే ఇంత విస్తృతంగా తన పాట ప్రజల్లోకి వెళ్లిందని అనేవారు అన్నారు. దర్శకుడు కృష్ణవంశీ మాట్లాడుతూ - నాకు సీతారామశాస్త్రి గారు చాలా కాలంగా తెలుసు. ఆయన పరిచయం ఒక అదృష్టంగా భావిస్తా. నేను ఏ సినిమా మొదలుపెట్టినా ముందు సీతారామశాస్త్రి గారి దగ్గరకు వెళ్లి పాటల గురించి డిస్కస్ చేస్తుండేవాడిని. నా కొత్త సినిమా మొదలుపెట్టాలని ఆరేడు నెలల నుంచి ప్రయత్నిస్తున్నా. కానీ పాటలు ఏం చేయాలో అర్థం కావడం లేదు. శాస్త్రి గారు



లేకపోవడం వల్ల అనాథగా మారిన భావన కలుగుతోంది. శాస్త్రి గారి గురించి ఇంత మంచి ఈ కార్యక్రమం శ్రీరామ్ కు , పార్థసారధి నా కృతజ్ఞతలు చెబుతున్నా అన్నారు.



### హనీమూన్ ఎక్స్‌ప్రెస్‌లోని

## మూడో పాట విడుదల

ఎన్ ఆర్ ఐ ఎంటర్‌టైన్మెంట్స్ (యు ఎస్ ఎ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకం పై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్ గా నటించిన చిత్రం "హనీమూన్ ఎక్స్‌ప్రెస్". తనికెళ్ల భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించగా కె కె ఆర్ మరియు బాల రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీ ని నిర్మించారు.

ఇప్పటికే హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రం నుంచి సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ స్వరపరిచిన రెండు రొమాంటిక్ మెలోడీ పాటలు విడుదలై ఇంటర్నెట్ లో ట్రెండింగ్ లో నిలిచాయి.

ఇప్పుడు ఈ చిత్రం నుంచి మూడో పాటను యాక్షన్ హీరో అడివి శేష్ చేతుల మీదుగా విడుదల చేశారు చిత్ర యూనిట్. గూఢచారి 2 మరియు డెకాయిట్ చిత్రాలతో బిజీగా ఉన్నా అడివి శేష్, దర్శకుడు బాల గారి చిరకాల పరిచయం వలన అన్నపూర్ణ 7 ఎకరాల ప్రాంగణంలో హనీమూన్ ఎక్స్‌ప్రెస్ లో క్యూట్ గా స్వీట్ గా అనే అందమైన లిరికల్ పాటను వీక్షించి విడుదల చేశారు. అనంతరం అడివి శేష్ మాట్లాడుతూ "క్యూట్ గా స్వీట్ గా పాట చాలా స్వీట్ గా ఉంది, సాహిత్యం చాలా బాగుంది అని కొనియాడారు. చిత్రం మంచి విజయం సాధించాలి" అని కోరుకున్నారు.

### మక్కల్ సెల్వాన్

## 'ఏసీఈ' ఫస్ట్ లుక్



విజయ్ సేతుపతి, రుక్మిణి వసంత్ లీడ్ రోల్స్ లో ఆరుముగ కుమార్ దర్శకత్వంలో ఓ కమర్షియల్ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది. యోగి బాబు, పి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లూ, రాజ్‌కుమార్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కరణ్ బహదూర్ రావత్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనింగ్ ఎ.కె. ముత్తు, ఆర్. గోవిందరాజ్ ఎడిటింగ్. 'ఏసీఈ' అనే డిఫరెంట్ టైటిల్ తో రూపొందుతున్న ఈ కంప్లీట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ 7సిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్రాండ్ గా నిర్మిస్తుంది. సోషల్ మీడియా, ఇంటర్నెట్‌లో రివీల్ చేసిన ఫస్ట్ లుక్ లో విజయ్ సేతుపతి యూత్‌ఫుల్ లుక్, స్మోకింగ్ పైప్, డైస్ వేస్తూ కనిపించి అందరినీ ఆకర్షించారు. ఇది సినిమా గురించి అభిమానులలో క్యురియాసిటీని పెంచింది. స్టార్ కాస్ట్, ఆకట్టుకునే నేపథ్య సంగీతం, విజయ్ సేతుపతి ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్‌ని ప్రజెంట్ చేసిన ఈ సినిమా టీజర్ అభిమానులను ఆకట్టుకుంది. జూదం, తుపాకులు, పేలుళ్లు, రాబరీస్, బైక్ ఛేజింగ్ వంటి అంశాలు అలరించాయి. టీజర్‌లో యోగి బాబు కామిక్ రియాక్షన్ హ్యూమర్ రేకెత్తిస్తుంది. ఇది సినిమా హిలేరియస్ క్రైమ్-కామెడీ థ్రిల్లర్‌గా ఉంటుందని తెలియజేస్తుంది. ఈ విజువల్ గ్లింప్స్, టైటిల్ ప్రివ్యూ, జస్టిన్ ప్రభాకరన్ కంపోజ్ చేసిన అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పాటు యానిమేటెడ్ ఫార్మాట్‌లో పాత్రల యొక్క ముఖ్యమైన అంశాలు రివిల్ చేయడం వల్ల ఆన్‌లైన్‌లో సంచలనం సృష్టిస్తోంది.

### మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్

## "సంతాన ప్రాప్తిరస్తు"

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా సంతాన ప్రాప్తిరస్తు సినిమా ఇవాళ హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా సంతాన ప్రాప్తిరస్తు సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమా ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత, వ్యాపారవేత్త అంబికా కృష్ణ కెమెరా స్విచ్చాన్ చేయగా...వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకట రామరాజు క్లాప్ నిచ్చారు. మధుర శ్రీధర్ రెడ్డి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. ఇద్దరు ప్రొడ్యూసర్స్ స్క్రిప్ట్ ను దర్శకుడు సంజీవ్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ - మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. ఇవాళ ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్స్ కు రావడం లేదు. వాళ్లను రప్పించేలా మూవీ పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చేలా ఉంటుంది. ఎంటర్ టైన్ మెంట్ ఉంటూనే ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తున్నాం. వరంగల్ అమ్మాయి, హైదరాబాద్ అబ్బాయి మధ్య కథ జరుగుతుంది. కొత్తగా పెళ్లైన జంట ఎదుర్కొనే ఓ సమస్యను వినోదాత్మకంగా మూవీలో తెరకెక్కిస్తున్నాం. అన్నారు. నిర్మాతలు మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ - ఈ రోజు మా సినిమా సంతాన ప్రాప్తిరస్తు లాంఛనంగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ముహూర్తపు సన్నివేశానికి కెమెరా స్విచ్చాన్ చేసిన అంబికా కృష్ణ గారికి, క్లాప్ నిచ్చిన వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకట రామరాజుకి కృతజ్ఞతలు.





## 'సిద్ధార్థ్ 40' అనౌన్స్ మెంట్

సక్సెస్ ఫుల్ పాన్-ఇండియన్ యాక్టర్ సిద్ధార్థ్ చిత్ర పరిశ్రమలో 21 సంవత్సరాల అద్భుతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ప్రతి పరిశ్రమలో శాశ్వత ప్రభావాన్ని చూపారు. అతను ఎంచుకునే కథలు, పాత్రల, అసాధారణమైన పెర్ఫార్మెన్స్ తో అద్భుతంగా అలరిస్తున్నాయి. బాలీవుడ్‌లో 'రంగ్ దే బసంతి'తో చెరగని ముద్ర వేశారు. తెలుగులో 'బొమ్మరిల్లు'తో ప్రేక్షకుల మన్ననలు పొందారు.

తమిళ పరిశ్రమలో పలు జోనర్‌లలో మెరిసి.. సినిమా, నటనపై తనకున్న గొప్ప అభిరుచిని చూపించారు సిద్ధార్థ్. ఆయన లేటెస్ట్ ప్రాజెక్ట్ 'చిత' ప్రేక్షకుల హృదయాల్లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఇప్పుడు, సిద్ధార్థ్ 'సిద్ధార్థ్ 40'( వర్కింగ్ టైటిల్) పేరుతో మరో ఎక్సయిటింగ్ మూవీ కోసం కోసం మంచి యూనిట్ తో చేతులు కలిపారు. ఈ అప్ కమింగ్ ప్రాజెక్ట్‌ను '8 తొట్టక్కల్'తో పేరుపొందిన శ్రీ గణేష్ దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ 'మావీరన్' నిర్మాత అరుణ్ విశ్వ శాంతి టాకీస్‌పై తెలుగు- తమిళ్ లో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ "యూనివర్సల్ ఆడియన్స్ అభిరుచులను ఆస్వాదించే మంచి కంటెంట్‌ను అందించాలనే దృక్పథాన్ని కలిగి ఉన్న మన పరిశ్రమలోని యంగ్ టీంతో కలిసి పని చేస్తున్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. సినిమా ఔత్సాహికులు, ఫ్యామిలీస్ 'చిత్త'పై తమ ప్రేమను కురిపించారు ఇది వారి భావాలను హత్తుకుని, మంచి కథలను ఎంచుకోవడానికి నాలో మరింత బాధ్యతను నింపింది. నేను చాలా స్క్రిప్ట్‌లు విన్నాను, శ్రీ గణేష్ చెప్పిన కథ నాకు ఎంతగానో నచ్చింది. ప్రేక్షకులపై ప్రభావం చూపే సినిమాలను తీయడమే నిర్మాతల ఆనందం. అలాంటి మంచి నిర్మాత అరుణ్ విశ్వతో పని చేయడం ఆనందంగా వుంది. ఆయన మంచి సినిమాతో పరిశ్రమను ఉన్నతంగా తీర్చిదిద్దాలని కలలు కనే నిర్మాత. మా అంకితభావం, పాషన్‌తో ప్రేక్షకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించే అద్భుతమైన సినిమాని అందిస్తాయనే నమ్మకం నాకుంది" అన్నారు.

**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.